**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.18.06-2018.**

# వేరు వేరు రోడ్డు ప్రమాదం కేసులలో నిందితులకు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్‌లో 2017 మరియు 2018వ సంవత్సరంలో **నమోదైన క్రైం.నెంలు.530/2017 మరియు 168/2018 సెక్షన్ 337 ఐ.పి.సి** కేసులో నిందితులైన 1) జక్కంపూడికి చెందిన సంపంగి సాయి కిషోర్(20), 2) సత్యన్నారాయణపురంకు చెందిన మైనంపాటి సాయి మెహర్(21)కు ఈ రోజు అనగా ది.18.06.2018న 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించడం జరిగింది.

విచారణలో...ది.17.09.2017వ తేది రాత్రి 8.30 గంటలకు సాంబమూర్తి రోడ్డు అలంకార్ సెంటర్ నందు అప్పల అవినాష్ రోడ్డు దాటుతుండగా ఆటో డ్రైవర్ జక్కంపూడికి చెందిన సంపంగి సాయి కిషోర్(20) అతివేగంగా, నిర్లక్ష్యంగా, హారను కొట్టకుండా తన ఆటోతో గ్రుద్దినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యన్నారాణపురం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ వి.శ్రీనివాస్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

విచారణలో...ది.07.04.2018వ తేది రాత్రి 11.30 గంటలకు సత్యన్నారాయణపురం బాబూరావు మేడ సెంటర్ సమీపంలో సైకిల్‌పై వెళ్ళుతున్న దాసరి నవ్య వీర రాఘవరావును, బైకుపై వెనుక వైపు వస్తున్న సత్యన్నారాయణపురంకు చెందిన మైనంపాటి సాయి మెహర్(21) అతివేగంగా, నిర్లక్ష్యంగా, హారను కొట్టకుండా తన సైకిల్‌ను హీరో హోండా యాక్టివాతో గ్రుద్దినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యన్నారాణపురం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ ఎమ్.అశోక్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన 1) జక్కంపూడికి చెందిన సంపంగి సాయి కిషోర్(20), 2) సత్యన్నారాయణపురంకు చెందిన మైనంపాటి సాయి మెహర్(21)లు ఈ రోజు అనగా ది.18.06.2018న 2వ స్పెషల్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితులకు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించడం జరిగింది.

---xx---